నట్టల నివారణ మందులేవి?

రెండేళ్లుగా పశువులకు అందని మందులు
- ప్రైవేట్ ఆస్పత్రులే దిక్కవుతున్న వైనం
- పశువుల కాపరులపై ఆర్థికభారం


తిమ్మారెడ్డిగూడలో మూగజీవాలు

షాబాద్: పశువుల్లో నట్టల నివారణ మందులు ప్రభుత్వ ఆస్పత్రుల్లో దొరకడం లేదు. పశుపోషకులు ప్రైవేట్ దుకాణాల్లో కొనుగోలు చేసుకోవాల్సి వస్తోంది. దీంతో వారు ఆర్థికంగా నష్టపోతున్నారు. రెండేళ్లుగా ప్రభుత్వం చేపట్టిన నట్టల నివారణ మందుల పంపిణీ నిలిచిపోయింది. దీంతో వేలాది పశువులు నట్టల వ్యాధి బారిన పడుతున్నాయి. ఎదుగుదల లోపించడంతో తీవ్రంగా నష్టపోతున్నామని పశుపోషకులు వాపోతున్నారు.

డీ వార్మింగ్‌కు దూరం

జీవాల కడుపులోని పేగుల వెంట ఉండే పరాన్నజీవులు(నట్టలు) వాటి రక్తాన్ని తాగుతుంటాయి. దీంతో జీవాల ఎదుగుదల సరిగా ఉండదు. నట్టల నివారణ మందు తాగించడం ద్వారా నట్టలు చనిపోయి జీవాలు ఆరోగ్యంగా బలంగా ఎదుగుతాయి. గతంలో పశుసంవర్ధకశాఖ అధికారులు పాడి రైతులు, గొర్రెల కాపరుల వద్దకు వెళ్లి వారు పెంచుతున్న జీవాలకు నట్టల నివారణ మందులు వేసేవారు. అయితే రెండేళ్లుగా ప్రభుత్వం ఈ కార్యక్రమాన్ని అటకెక్కించింది. ఫలితంగా పశుపోషకులే సొంతంగా కొని వారి జీవాలకు వేయించుకోవాల్సిన పరిస్థితి నెలకొంది.

మందులు ఇలా వేయాలి

- దూడ పుట్టిన ఏడు రోజుల్లోపే నట్టల నివారణ మందు వేయించాలి.
- గొర్రెలు, మేకలకు మూడు నుంచి నాలుగు నెలలకొకసారి..
- పేడ పరీక్షలు చేసి గుడ్లు కనిపిస్తే నట్టల నివారణ మందు వేయాలి.
- లేగదూడలకు నట్టల మందు వేసి వాటి మరణాన్ని ఆపవచ్చు.

“రెండేళ్లుగా మందులు రావడం లేదు



పశువుల్లో నట్టల నివారణ మందుల పంపిణీ రెండేళ్లుగా నిలిచిపోయింది. ఎవరైనా గొర్రె కాపరులు, పాడి రైతులు వస్తే వారికి మందులు బయట తీసుకోవాలని సూచిస్తున్నాం. ఉన్నతాధికారులకు మందుల కోసం ప్రతిపాదనలు పంపించాం. మందులు రాగానే పంపిణీ చేస్తాం.

– డాక్టర్ చంద్రశేఖర్‌రెడ్డి, పశువైద్యుడు,రేగడిదోస్వాడ

ఘనంగా హనుమాన్ పల్లకీసేవ


పూజా కార్యక్రమంలో పాల్గొన్న భక్తులు

షాద్‌నగర్: పట్టణ శివారులోని చౌడమ్మగుట్ట హనుమాన్ దేవాలయంలో దేవాలయ అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా పల్లకీసేవ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆంజనేయస్వామికి ఆలయ అర్చకులు రఘుపతిరావు, రాఘవేంద్రచార్యులు, కృష్ణ, ప్రమోద్ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు జరిగాయి. అనంతరం స్వామివారికి నిర్వహించిన పల్లకీసేవలో భక్తులు పెద్దసంఖ్యలో పాల్గొని భజనలు చేశారు. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో 70 మంది మహిళలకు చీరలను పంపిణీ చేశారు. శ్రీరామనవమి సందర్భంగా దేవాలయంలో నిర్వహించే రాములోరి కల్యాణోత్సవానికి భక్తులు కుమార్‌గౌడ్, తిరుమణి శంకర్, పురుషోత్తం రెడ్డి, కృష్ణయ్య, రఘునందన్‌రెడ్డి రూ.26వేల విరాళాలు అందజేశారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ శ్రీశైలంగౌడ్, అన్నారం రఘుగౌడ్, వసంతరావు, రమేశ్, శంకర్‌గౌడ్, శ్రీనివాస్, కిషన్‌నాయక్, రాఘవేందర్, నారాయణ, వీర్లపల్లి కృష్ణయ్య, లక్ష్మీకాంత్ రెడ్డి, కృష్ణాచారి, శంకరయ్య పాల్గొన్నారు.

ఆధ్యాత్మికతతో మానసిక ప్రశాంతత

డీసీఎంఎస్ మాజీ చైర్మన్ కృష్ణారెడ్డి


ఆలయ నిర్మాణానికి విరాళం అందిస్తున్న కృష్ణారెడ్డి

చేవెళ్ల: దేవాలయాల నిర్మాణాలతో గ్రామాల్లో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంటుందని డీసీఎంఎస్ మాజీ చైర్మన్ పి. కృష్ణారెడ్డి అన్నారు. మండలంలోని తంగడపల్లిలో గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న హనుమాన్ ఆలయానికి శనివారం ఆయన రూ.2లక్షల విరాళం ఆలయ కమిటీ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేవాలయాలు మానసిక ప్రశాంతతకు నిలయాలన్నారు. దైవ చింతన ప్రతి ఒక్కరూ అలవాటు చేసుకోవాలని సూచించారు. దేవాలయాల నిర్మాణాలకు ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు. కార్యక్రమంలో గ్రామ ఆలయ కమిటీ సభ్యులు, గ్రామస్తులు, సత్తయ్యగౌడ్, రాములుగౌడ్, శ్రీనివాస్, బాగిరెడ్డి, నారాయణరెడ్డి, మాధవ్‌రెడ్డి, రవీందర్, చంద్రయ్య, రాజు, కుమార్, నర్సింలు, కృష్ణ, ప్రకాశ్ తదితరులు ఉన్నారు.

గ్రూప్1 ర్యాంకర్‌కు సత్కారం

ఆమనగల్లు: గ్రూప్ 1 ర్యాంకర్ కావటి మల్లేశ్ యాదవ్‌ను బీజేపీ మున్సిపాలిటీ మాజీ అధ్యక్షుడు శ్రీకాంత్‌సింగ్ ఆధ్వర్యంలో శనివారం సన్మానించారు. పట్టణంలోని గుర్రంగుట్ట కాలనీకి చెందిన మల్లేశ్.. రాష్ట్ర స్థాయిలో 187వ ర్యాంకు, మల్టీజోన్‌లో 92వ ర్యాంక్ సాధించారు. కార్యక్రమంలో బీజేపీ నాయకులు మల్లయ్య, శ్రీశైలంయాదవ్, గుజ్జరి శ్రీను, లింగం, బ్రహ్మం, శ్రీనివాసచారి, పాలాది శ్రీను, బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

వేడుకలు ప్రశాంతంగా నిర్వహించుకోవాలి



మాట్లాడుతున్న ఏసీపీ శ్రీనివాస్

శంషాబాద్ ఏసీపీ శ్రీనివాస్‌రావు

కొత్తూరు: శ్రీరామనవమి వేడుకలను ప్రజలు ప్రశాంతంగా జరుపుకోవాలని శంషాబాద్ ఏసీపీ శ్రీనివాస్ రావు పిలుపునిచ్చారు. శనివారం ఆయన మండలంలోని ఇన్ముల్‌నర్వ గ్రామంలో శ్రీరామనవమి వేడుకలను పురస్కరించుకొని ఆయన పీస్(శాంతి కమిటీ) కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వేడుకల్లో భాగంగా కమిటీ సభ్యులు ఎలాంటి డీజే, సౌండ్ పరికరాలు ఉపయోగించరాదన్నారు. శాంతియుతంగా ఎవరికీ ఇబ్బందులు కలిగించకుండా శోభాయాత్రను నిర్వహించాలని సూచించారు. ముఖ్యంగా ఉత్సవాల బందోబస్తుకు వచ్చే పోలీసులకు ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు. కార్యక్రమంలో పీస్ కమిటీ సభ్యులు, ఆయా రాజకీయ పార్టీల నాయకులు, కొత్తూరు సీఐ నర్సింహారావు, నందిగామ సీఐ ప్రసాద్, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

ఉచిత వైద్య శిబిరం


వైద్య బృందంతో నాయకులు

షాబాద్: గ్రామీణ ప్రాంత ప్రజలు ఉచిత వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని మండల వర్కింగ్ ప్రెసిడెంట్ మంగలి చెన్నయ్య అన్నారు. శనివారం మండల పరిధిలోని కేసారం గ్రామంలో చేవెళ్ల పట్నం మహేందర్‌రెడ్డి ఆస్పత్రి వారి సహకారంతో ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఉచితంగా వైద్య పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. గ్రామానికి చెందిన 315 మందికిపైగా ప్రజలకు వైద్య పరీక్షలు నిర్వహించారు. పేదలకు ఉచితంగా వైద్యసేవలు అందించడం అభినందనియమని కొనియాడారు. ఇలాంటి అవకాశాలను గ్రామీణ ప్రాంతాల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో చేవెళ్ల నియోజకవర్గ ఏబ్లాక్ వైస్ ప్రెసిడెంట్ పల్లాటి అశ్విని, మహిళా అధ్యక్షురాలు స్వరూప, జిల్లా సీనియర్ నాయకులు తోంట రాంచందర్, చేవెళ్ల ప్రధాన కార్యదర్శి సంతోష్‌రెడ్డి, గ్రామ కమిటీ అధ్యక్షుడు తిరుపతిరెడ్డి, నాయకులు రాఘవేందర్ రెడ్డి, కుమార్, నర్సింలు, వైద్య సిబ్బంది తదితరులు ఉన్నారు.

దేవాలయ అభివృద్ధికి కృషి

సర్దార్‌నగర్ మార్కెట్ కమిటీ చైర్మన్ సురేందర్‌రెడ్డి


పూజల్లో పాల్గొన్న మార్కెట్ కమిటీ చైర్మన్ సురేందర్‌రెడ్డి, నాయకులు

షాబాద్: బుగ్గరామేశ్వరస్వామి దేవాలయ అభివృద్ధికి తనవంతు కృషి చేస్తామని సర్దార్‌నగర్ మార్కెట్ కమిటీ చైర్మన్ పీసరి సురేందర్‌రెడ్డి పేర్కొన్నారు. మండలంలోని కొమరబండ గ్రామంలో గల బుగ్గరామేశ్వరస్వామి దేవాలయంలో నిర్వహిస్తున్న ఉత్సవాల్లో ఆయన శనివారం ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. దేవాలయాల అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం ఎంతో కృషి చేస్తుందన్నారు. భక్తుల కొంగు బంగారంగా ఎంతో మహిమగల బుగ్గరామేశ్వరస్వామి దేవాలయంలో భక్తులకు అవసరమైన సదుపాయాలు కల్పిస్తామని తెలిపారు. గ్రామం నుంచి దేవాలయం వరకు కలిపే రోడ్డును బీటీగా మారుస్తామన్నారు. కార్యక్రమంలో దేవాదాయ ధర్మాదాయ శాఖ ఈఓ శ్రీనివాస్, దేవాలయ చైర్మన్ చేవెళ్ల వెంకటయ్య, వైస్ చైర్మన్ మాధవరెడ్డి, గ్రామ కమిటీ అధ్యక్షుడు సుభాష్ చంద్రబోస్, సహకార సంఘం వైస్ చైర్మన్ మద్దూరు మల్లేశ్, మాజీ చైర్మన్ మహేందర్‌గౌడ్, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు శ్రీరాంరెడ్డి, నర్సింలుగౌడ్, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ పామెన నర్సింలు, యూత్ మండల అధ్యక్షుడు సురేందర్, సీనియర్ నాయకులు రవీందర్, ఢిల్లీ ఎస్పీ బాల్‌రాజ్, సీఐ కాంతారెడ్డి, నాయకులు తదితరులు ఉన్నారు.

ఆదర్శ మున్సిపాలిటీగా తీర్చిదిద్దుతాం

ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్


వీధి దీపాలను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, నాయకులు

కొత్తూరు: మున్సిపాలిటీని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి రాష్ట్రంలోనే ఆదర్శంగా తీర్చిదిద్దుతామని స్థానిక ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. పట్టణంలో ఇటీవల పూర్తయిన సీసీరోడ్డులో ఏర్పాటు చేసిన వీధి దీపాలను ఆయన శనివారం పలువురు నాయకులతో కలిసి ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. రాజకీయాలకతీతంగా ప్రజలు, నాయకులు అభివృద్ధిని ప్రోత్సహించాలని కోరారు. కేవలం ఎన్నికల సమయంలో మాత్రమే రాజకీయాలకు అనుగుణంగా ఉండాలన్నారు. తర్వాత తమ ప్రాంత అభివృద్ధి కోసం ప్రతి ఒక్కరూ ఒకటిగా ఉండాలని సూచించారు. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం మున్సిపాలిటీల అభివృద్ధి కోసం పెద్దఎత్తున నిధులు మంజూరు చేస్తున్నట్లు వివరించారు. మున్సిపాలిటీల పాలకవర్గ సభ్యులు తమప్రాంత అభివృద్ధి కోసం సకాలంలో పన్నులు చెల్లించి సహకరించాలని కోరారు. అంతేకాకుండా మున్సిపాలిటీ పాలకవర్గం సొంతంగా ఆదాయ వనరులను సమకూర్చుకోవడానికి కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో మున్సిపాలిటీ వైస్ చైర్మన్ రవీందర్, నాయకులు సుదర్శన్‌గౌడ్, దేవేందర్‌ముదిరాజ్, శ్రీనివాస్, దేవేందర్‌యాదవ్, జనార్దన్‌చారి, నర్సింహ, సత్తయ్య, కౌన్సిలర్లు, తదితరులు పాల్గొన్నారు.

శోభాయాత్రను విజయవంతం చేయండి


శోభాయాత్ర వాల్‌పోస్టర్ ఆవిష్కరిస్తున్న వీహెచ్‌పీ, బజరంగ్‌దళ్ సభ్యులు

చేవెళ్ల: హనుమాన్ జన్మోత్సవం సందర్భంగా నిర్వహించే వీరహనుమాన్ విజయోత్సవ శోభాయాత్రలో ప్రజలు పెద్దఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని వీహెచ్‌పీ, బజరంగ్‌దళ్ సభ్యులు కోరారు. చేవెళ్లలోని హనుమాన్ ఆలయం వద్ద శనివారం ఈ నెల 12న నిర్వహించే వీర హనుమాన్ శోభాయాత్ర వాల్‌పోస్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. చేవెళ్లలోని హనుమాన్ మందిరం నుంచి పురవీధుల్లో ఈ శోభాయాత్ర నిర్వహిస్తామన్నారు. ప్రతీ హిందువు పాల్గొనాలని కోరారు. కార్యక్రమంలో విశ్వహిందూ, బజరంగ్‌దళ్ సభ్యులు చిలుకూరి శ్రీనివాస్, రాఘవేందర్, వెంకటేశ్, చంద్రశేఖర్, చారి, మహేశ్, శ్రీనివాస్, వెంకట్‌రెడ్డి, రవీందర్, మల్లేశ్, విఠలయ్య తదితరులు ఉన్నారు.

శ్రీరామనవమికి ఆలయాలు ముస్తాబు

- నేడు సీతారామచంద్రస్వామి కల్యాణ వేడుక
- ఏర్పాట్లు పూర్తి చేసిన నిర్వాహకులు


సీతారాంపూర్‌లో ముస్తాబైన దేవాలయం

షాబాద్: శ్రీరామనవమి సందర్భంగా సీతారామచంద్రస్వామి కల్యాణ మహోత్సవాలకు మండలంలో ఆయా దేవాలయాల వద్ద నిర్వాహకులు ఏర్పాట్లు చేస్తున్నారు. దేవాలయాలకు రంగులు వేసి విద్యుత్ దీపాలతో అలంకరించారు. సీతారాంపూర్, తాళ్లపల్లి, ఆస్పల్లిగూడ, షాబాద్ గ్రామాల్లోని సీతారాముల దేవాలయంలో ఆదివారం ఉదయం 11 గంటలకు స్వామివారి కల్యాణోత్సవం నిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తామని తెలిపారు. భక్తులు పెద్దసంఖ్యలో హాజరుకావాలని కోరారు. భజన కార్యక్రమాలతో ఉత్సవాలు పూర్తవుతాయన్నారు.

నిరుపేదల సంక్షేమమే ధ్యేయం

కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు రాజు


పద్మారంలో సన్నబియ్యం పంపిణీ చేస్తున్న కాంగ్రెస్ మండల అధ్యక్షుడు రాజు

కొందుర్గు: నిరుపేదల సంక్షేమమే ధ్యేయంగా కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుందని జిల్లేడ్ చౌదరిగూడ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కావలి రాజు అన్నారు. మండలంలోని ఉత్తరాసిపల్లి, బైరంపల్లి, జిల్లేడ్‌చౌదరిగూడ మండలంలోని పద్మారం గ్రామంలో శనివారం రేషన్ దుకాణాల్లో లబ్దిదారులకు నాయకులు సన్నబియ్యం పంపిణీ చేశారు. ప్రతీ పేదవాడికి నాణ్యమైన భోజనం అందించడమే కాంగ్రెస్ సర్కారు లక్ష్యమన్నారు. నిరుపేదల సంక్షేమానికి సీఎం రేవంత్‌రెడ్డి నిరంతరం కృషి చేస్తున్నారన్నారు. కార్యక్రమంలో నాయకులు పురుషోత్తంరెడ్డి, అంజిరెడ్డి, నర్సింలు, సలీం, అమీద్ పాల్గొన్నారు.


చేవెళ్ల: నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే కాలె యాదయ్య, నాయకులు


మొయినాబాద్: విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న బీఆర్‌ఎస్ నాయకులు


షాబాద్: నివాళులర్పిస్తున్న మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ చంద్రశేఖర్, నాయకులు

బడుగుల ఆశాజ్యోతి జగ్జీవన్‌రామ్

బలహీన వర్గాల ఆశాజ్యోతి బాబూ జగ్జీవన్‌రామ్ జయంతిని శనివారం చేవెళ్ల, షాద్‌నగర్ నియోజకవర్గాల్లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వివిధ పార్టీలు, ప్రజా సంఘాల నాయకులు, మాజీ ప్రజాప్రతినిధులు ఆయన చిత్రపటాలు, విగ్రహాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. దేశ ఉప ప్రధానిగా, కేంద్ర మంత్రిగా దేశంలో ప్రజాస్వామ్య నిర్మాణానికి జగ్జీవన్‌రామ్ ఎంతో కృషి చేశారని, ఆయన సేవలు చిరస్మరణీయమని కొనియాడారు. ఆయన ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు.


షాద్‌నగర్: జగ్జీవన్‌రామ్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, నాయకులు


చేవెళ్ల: రేగడిఘనాపూర్‌లో..


కేశంపేట: మండల కేంద్రంలో..


కొందుర్గు: చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న నాయకులు

క్లుప్తంగా

'రాజీవ్ యువ వికాస్'ను సద్వినియోగం చేసుకోండి

మొయినాబాద్‌రూరల్: యువత స్వయం ఉపాధి కోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన రాజీవ్ యువ వికాస్ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు ఎన్కెపల్లి అమర్‌నాథ్‌రెడ్డి అన్నారు. శనివారం మున్సిపాలిటీలోని హిమాయత్‌నగర్ చౌరస్తాలో ఆయన మాట్లాడుతూ.. రాజీవ్ యువ వికాస్ పథకం ద్వారా రాష్ట్ర ప్రభుత్వం నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పిస్తుందన్నారు. ప్రస్తుతం నిరుద్యోగులుగా ఉన్న అర్హులందరూ ఈ నెల 14వ తేదీలోపు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. స్వయం ఉపాధికి ప్రభుత్వ రాయితీతో పాటు బ్యాంకు రుణం అందుబాటులో ఉంటుందని తెలిపారు. నిరుద్యోగ యువత రుణాలను సద్వినియోగం చేసుకుంటూ స్వయం ఉపాధితో ఆర్థికంగా అభివృద్ధి చెందాలని సూచించారు.

రక్తదాన శిబిరం


శిబిరంలో పాల్గొన్న వారికి ధ్రువపత్రాలు అందిస్తున్న ఫౌండేషన్ సభ్యులు

కేశంపేట: మండల కేంద్రంలో పూలే ఫౌండేషన్, యువసత్తా యూత్ సంయుక్త ఆధ్వర్యంలో బాబు జగ్జీవన్‌రాం జయంతి సందర్భంగా శనివారం రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన 20 మంది యువకులు శిబిరంలో పాల్గొని రక్తదానం చేశారు. షాద్‌నగర్ బ్లడ్ సెంటర్ డాక్టర్ ఆంజనేయులు తన సిబ్బందితో వచ్చి రక్తం సేకరించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు వీరేశ్, యువసత్తా యూత్ అధ్యక్షుడు లక్ష్మణ్‌కుమార్, పూలే ఫౌండేషన్ కన్వీనర్ బాలు ముదిరాజ్, తాండ్ర శ్రావణ్‌రెడ్డి, రమేశ్, పెంటయ్య, నర్సింహ, వెంకటేశ్, సతీశ్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

మంత్రివర్గంలో మల్‌రెడ్డికి చోటు కల్పించాలి


అబ్దుల్లాపూర్‌మెట్: ప్రస్తుత మంత్రివర్గ విస్తరణలో ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డికి చోటు కల్పించాలని కాంగ్రెస్ పార్టీ పెద్ద అంబర్‌పేట పురపాలక సంఘం సీనియర్ నాయకుడు, హైదరాబాద్ మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ దండెం రాజశేఖర్ రెడ్డి కోరారు. శనివారం ఆయన మాట్లాడుతూ.. పార్టీకి కష్టకాలంలో సేవలు అందించిన ఎమ్మెల్యేను అధిష్టానం గుర్తించి మంత్రి పదవి ఇవ్వాలన్నారు. సమావేశంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు కంచర్ల సత్యనారాయణరెడ్డి, లిక్కడి కృష్ణారెడ్డి, దొడ్లపాటి అయ్యప్పరెడ్డి, పసుల రమేష్‌బాబు, సిద్దెంకి భూపాల్ రెడ్డి, బండా వెంకట్‌రెడ్డి, అబ్దుల్లాపాషా, మర్యాల రాజు, పడమటి యాదిరెడ్డిలు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే హరీశ్‌రావుకు సన్మానం


ఎమ్మెల్యేను సన్మానిస్తున్న దశరథ్‌నాయక్, నాయకులు

కడ్తాల్: సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు, మహేశ్వరం ఎమ్మెల్యే సబితారెడ్డిలను జెడ్పీటీసీ మాజీ సభ్యుడు జర్పుల దశరథ్‌నాయక్ ఆధ్వర్యంలో.. బీఆర్‌ఎస్ మండల నాయకులు శనివారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఆహ్వానం మేరకు 3న ముద్విన్, బోయిన్‌గుట్ట తండాలో పర్యటించినందుకు కృతజ్ఞతలు తెలిపారు. పర్యటనతో కార్యకర్తలు, నాయకుల్లో ఉత్సాహం నింపిందని పేర్కొన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో సత్తా చాటుతామన్నారు. ఈ సందర్భంగా సభను జయప్రదం చేసినందుకు దశరథ్‌నాయక్‌ను హరీశ్‌రావు అభినందించినట్లు నాయకులు పేర్కొన్నారు. కార్యక్రమంలో రాంబల్‌నాయక్, నర్సింహగౌడ్, అంజినాయక్, ఈశ్వర్‌నాయక్, శ్రీను, ప్రశాంత్ ఉన్నారు.

ఏసీపీకి సన్మానం


ఏసీపీని సన్మానిస్తున్న నాయకులు

తలకొండపల్లి: ఎల్బీనగర్ డివిజన్ ఏసీపీ కృష్ణయ్య గౌడ్‌ను శనివారం గౌడ సంఘం కల్వకుర్తి తాలూకా కన్వీనర్ అశోక్ గౌడ్ మర్యాద పూర్వకంగా కలుసుకున్నారు. అనంతరం శాలువాకప్పి, పుష్పగుచ్ఛం అందజేసి సన్మానించారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మండల కార్యదర్శి శరత్‌చంద్ర, గ్రామ కార్యదర్శి అనిల్ తదితరులు పాల్గొన్నారు.